


# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక




సంపుటి: 01 సంచిక : 244. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ మంగళవారం.17.06.2025 పేజీలు:4, వెల:రూ.1.00

## వైద్య కళాశాలల్లో క్షేత్ర స్థాయి పరిశీలనకు అధికారులతో కమిటీ

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలోని 34 వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో పని చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను వెంటనే తయారు చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలనీ, ఆ కమిటీ ప్రతి కళాశాలను సందర్శించి అక్కడి అవసరాలు, వాటికి అవసరమయ్యే నిధులు, తక్షణమే పూర్తి చేయాల్సిన పనులు, ప్రభుత్వపరంగా అందించాల్సిన సహాయం తదితర వివరాలతో నివేదికను సమర్పించాలని సీఎం ఆదేశించారు. వైద్యారోగ్య శాఖపై ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో ఐసీసీసీలో సోమవారం ఆ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసీ) రాష్ట్రంలోని వైద్య కళాశాలలకు సంబంధించి లేవనెత్తిన పలు అంశాలపై చర్చించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో నియామకాలు, బోధన సిబ్బందికి ప్రమోషన్లు, వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉన్న ఆస్పత్రుల్లో పడకల పెంపు, ఆయా కళాశాలలకు అవసరమైన వైద్య పరికరాలు, ఖాళీల భర్తీపై సమగ్ర నివేదిక రూపొందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదల చేయాల్సిన నిధులను వెంటనే విడుదల చేస్తామని తెలిపారు. కేంద్ర ఆరోగ్య శాఖ నుంచి నిధులు, అనుమతులకు సంబంధించిన అంశాలుంటే వెంటనే తెలియజేయాలనీ, కేంద్ర మంత్రి నడ్డా, ఆ శాఖ అధికారులను సంప్రదించి వాటిని పరిష్కరిస్తామని సీఎం పేర్కొన్నారు. నర్సింగ్ కళాశాలల్లో జపనీస్ (జపాన్ భాష)ను ఒక ఆప్షనల్‌గా నేర్పించాలనీ, జపాన్‌లో మన నర్సింగ్ సిబ్బందికి డిమాండ్ ఉందని సీఎం తెలిపారు. ఈ విషయంలో మనకు మద్దతిచ్చేందుకు జపాన్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం వెల్లడించారు. ఆస్పత్రులకు వచ్చే రోగులు, వారిని పరీక్షించే వైద్యులు, ఆస్పత్రుల సమయాల



పర్యవేక్షణకు ఒక యాప్‌ను వినియోగించే అంశంపై అధ్యయనం చేయాలని సీఎం అధికారులకు సూచించారు. విద్య, వైద్య రంగాలు ఎంతో కీలకమనీ, ప్రతి నెలా మూడో వారంలో ఈ రెండు శాఖలపై సమీక్షించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ సమీక్షలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్‌రాజ్, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టీనా జడ్ చోంగ్తూ, వైద్యవిద్య సంచా లకులు డాక్టర్ నరేందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏ శాఖ పనితీరెలా ఉంది..?




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: శాఖల పనితీరుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్‌గా దృష్టి సారించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 18 నెలలు పూర్తయిన నేపథ్యంలో ఇప్పటిదాకా ఏయే శాఖల పనితీరెలా ఉందనే విషయమై ఆయన ఆయా మంత్రులతో సమాలోచనలు జరిపారు. ఒక్కో శాఖలో ఇప్పటి వరకూ చేసిన పనులేంటి? చెయ్యని పనులేంటి? ఇంకా చెయ్యాల్సిన అంశాలేమిటి..? అనే అంశాలను ముఖ్యమంత్రి మంత్రులను అడిగి తెలుసుకున్నారు. సోమవారం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ (సీసీసీ)తో సీఎం అందుబాటులో ఉన్న మంత్రులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. మంత్రుల పనితీరు, సంబంధం లేని శాఖల గురించి మాట్లాడటం, డిపార్టుమెంట్ల వారీగా ఇప్పటిదాకా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, వాటి అమలు, ఫలితాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, తాజాగా ఇదే అంశంపై మంత్రి పొంగులేటి వ్యాఖ్యలు తదితరాలు ఈ సమావేశంలో చర్చకొచ్చినట్టు తెలిసింది.

ఇక నుంచి శాఖల వారీగా ప్రతీనెలా నివేదికలివ్వాలంటూ ముఖ్యమంత్రి ఈ సందర్భంగా మంత్రులను ఆదేశించినట్టు తెలిసింది. ఆయా రిపోర్టులపై తాను వ్యక్తిగతంగా సమీక్ష చేస్తానంటూ సీఎం తెలిపారు. దాంతోపాటు ఏ శాఖకు ఆ శాఖకు విడిగానూ, అన్ని శాఖలపై ఉమ్మడిగానూ సమీక్షిద్దామంటూ సూచించారు. బలాలు, సానుకూలాంశాలతోపాటు బలహీనతలు, లోపాలుంటే వాటిపై కూడా చర్చించాలంటూ ముఖ్యమంత్రి కోరారు. తద్వారా పనితీరును మరింత మెరుగుపరుచుకునేందుకు వీలు కలుగుతుందని సూచించారు. ఇటీవలే మంత్రివర్గ విస్తరణ చేపట్టిన నేపథ్యంలో సీనియర్లు జూనియర్ల(కొత్త వారికి)కు దిశానిర్దేశం చేయాలంటూ ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లటంతోపాటు ప్రతిపక్షాల విమర్శలను అటు అసెంబ్లీలోనూ, ఇటు బయటా తిప్పికొట్టాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం శాఖల వారీగా తాజా సమాచారంతో సిద్ధంగా ఉండాలంటూ రేవంత్ మంత్రులకు సూచించారు. మరోవైపు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని భావిస్తున్న నేపథ్యంలో అందుకనుగుణంగా వ్యూహాలు రచించాలంటూ సీఎం మంత్రులను కోరారు. ఏ జిల్లాకు ఆ జిల్లా, ఏ నియోజకవర్గానికి ఆ నియోజకవర్గం, ఏ మండలానికి ఆ మండలం వారీగా గెలుపు వ్యూహాలు రూపొందించాలని సూచించారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ తదితరాంశాలు స్థానిక సమరంలో కీలకమవుతాయని చెప్పారు. అందువల్ల ప్రభుత్వం ఈ విషయంలో చేసిన కృషిని రైతులకు విడమరిచి చెప్పాలని ఆదేశించారు. దీంతోపాటు లోకల్ బాడీ ఎన్నికలకు సంబంధించి మంత్రి పొంగులేటి చేసిన వ్యాఖ్యలు, దానిపై పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అభ్యంతరం వ్యక్తం చేయటం, మంత్రి సీతక్క స్పందించటం తదితరాంశాలపై సీఎం, అమాత్యులతో మాట్లాడినట్టు తెలిసింది. ఈ సందర్భంగా ఆయన పొంగులేటిని సున్నితంగా మందలించినట్టు వినికిడి. ఇలాంటి విషయాల్లో జాగ్రత్తగా ఉండాలంటూ ముఖ్యమంత్రి, మంత్రులకు సూచించారు. 'ఎవరి శాఖలకు సంబంధించి వారే మాట్లాడండి, ఒకరి శాఖలో మరొకరి జోక్యం వద్దు, విధానపరమైన నిర్ణయాల విషయంలో ఎక్కడ పడితే అక్కడ, ఎవరు పడితే వారు మాట్లాడొద్దు' అంటూ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ గతంలో చేసిన హెచ్చరికను ఈ సందర్భంగా సీఎం మరోసారి గుర్తు చేశారు.

## వికలాంగుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: వికలాంగులకు నిత్య జీవితంలో ఉపయోగపడే వివిధ సహాయ ఉపకరణాలు అందించేందుకు ఇటీవల ప్రభుత్వం జీవో నెంబర్ 89 విడుదల చేసింది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం 40శాతం, అంతకన్నా ఎక్కువ వైకల్యమున్న వికలాంగులు వివిధ రకాల ఉపకరణాలు పొందేందుకు అర్హులని స్పష్టం చేసింది. ఆ మేరకు నిబంధనలు సడలించటంతో రాష్ట్రంలో వివిధ వైకల్యాలతో బాధపడే వారికి లబ్ది చేకూరనుంది. గతంలో 75శాతానికి పైగా వైకల్యం ఉంటేనే అర్హులుగా ఉండే వారు. దాంతో చాలా మంది వికలాంగులు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే ఉపకరణాలు, ఇతర సంక్షేమ ఫలాలకు దూరంగా ఉండే వారని తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ ముత్తినేని వీరయ్య తెలిపారు. ఆయనతో నవతెలంగాణ ముఖా ముఖి

బెంచ్‌మార్కు వైకల్యం ఉన్న వారు ఉచిత పరికరాలకు అర్హులేనా?

నూటికి నూరు శాతం వారికి ఉచిత పరికరాలు అందుతాయి. బెంచ్‌మార్కు వైకల్యం(40శాతం) ఆ పైన ఉన్న వారికి ఉచిత పరికరాలు అందించాలని ప్రభుత్వం ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకుంది. వికలాంగుల హక్కుల చట్టం -2 016 లో ఈ అంశం ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం కానీ.. గత పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం కానీ ఆ దిశగా అడుగులు వేయలేదు. కేంద్రానికి అనుబంధ వ్యవస్థ అయిన అలింకో సంస్థ కూడా 80శాతానికి లోపు ఉంటే ఏ సహాయ ఉపకరణం వికలాంగులకి ఇవ్వడం లేదు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఈ అంశాన్ని పట్టించుకున్న పాపాన పోవటం లేదు. కేంద్రం తో పాటు మిగిలిన అన్ని రాష్ట్రాలు తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకుని జీవోలివ్వాలి

జీవో 89 ద్వారా వికలాంగులకు చేకూరే ప్రయోజనమేంటి?

ఈ జీవో వికలాంగులకు అత్యంత ప్రయోజనకరంగా నిలుస్తుంది. 40శాతం వైకల్యం ఉన్నవారికి కూడా మోటరైజ్డ్ వాహనాలు, వికలాంగుల బ్యాటరీ వీల్ చైర్‌లు, కూడా 40శాతం వైకల్యం ఉన్న స్పైనల్ కార్డ్ ఇంజురీ, మస్కులర్ డిస్ట్రోఫీ గల వారికి అందించే విధంగా జీవోను రూపొందించాం. గత ప్రభుత్వం 90శాతం వైకల్యం ఉంటేనే అర్హులుగా పరిగణలోకి తీసుకున్నారనేది గమనార్హం. ల్యాప్‌టాప్‌లను ఆర్థోపెడికల్ వికలాంగులకు ఇకపై ప్రొఫెషనల్ కోర్సుల్లో డిగ్రీ, ఆ పై (జనరల్ కోర్సులు) చదువుతున్న వారికి అందించాలని జీవో చెబుతున్నది. అంధ వికలాంగులకు 50శాతం, వినికిడి లోపం ఉన్న వికలాంగులకు 51శాతం, ఆ పైన ఉన్న వారికి లాప్ టాప్ లు ఇచ్చే విధంగా జీవో తీసుకొచ్చాం. ఎస్సీ, ఎస్టీ, మహిళా వికలాంగులకు 33 శాతం రిజర్వేషన్ కల్పించింది. కుర్చీ కే పరిమిత మైన వికలాంగుల కోసం ఇన్నోవేటివ్ బ్యాటరీ విల్ చైర్లను అందించ బోతున్నాం. వికలాంగులు స్వయం ఉపాధి పొందేలా 50 రకాల వ్యాపారాలు చేసుకునే వీలు కల్పిస్తూ బిజినెస్ బ్యాటరీ వెహికల్స్ అందించ బోతున్నాం. ఈ విధంగా అన్ని రకాల వైకల్యం కలిగిన వికలాంగులకు జీవోద్వారా పరికరాలు అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్దితో ఉన్నది. ఇది ఎన్నో ఏండ్ల కల. సీఎం రేవంత్‌రెడ్డి దీన్ని సాకారం చేశారు.

ఇటీవల కాలంలో వికలాంగులపై దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నాయి. వీటిని అరికట్టేందుకు చర్యలు?

నిజమే..వికలాంగులపై అరాచకాలు, దాడుల నివారణకు ఉన్న చట్టాలను ఉపయోగించి కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువవికాసం తదితర సంక్షేమ పథకాల్లో వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ అమలుకు కృషి చేస్తున్నది. ఉద్యోగ నియమాకాల్లో రిజర్వేషన్ కల్పించింది. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వికలాంగులకు సహకార సంస్థ నుంచి ఉచిత కోచింగ్‌తో పాటు మెటేరియల్‌ను అందించింది. రాష్ట్రంలో భర్తీ చేయనున్న ఉద్యోగాల్లో వికలాంగులకు అవకాశం కల్పిస్తున్నది. ఎప్పటి నుంచో నిర్లక్ష్యానికి గురవుతున్న బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ చేసింది. అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగుల పీఆర్‌సీ సమస్యను



పరిష్కరించుకున్నాం.

వికలాంగులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు ఎంత వరకు వచ్చింది?

వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నది. వికలాంగులకు పెద్దన్నగా సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచిస్తున్నారు. రాష్ట్రంలో 21 రకాల వైకల్యాల ప్రకారం సుమారు 43.04 లక్షల మంది వికలాంగులున్నారు. వారికి సమాన అవకాశాలు, హక్కులు కల్పించి సమాజాభివృద్ధిలో భాగం చేయాలనే తలంపుతో ఆయనున్నారు. జీవో 89 ద్వారా ఉచితంగా సహాయ ఉపకరణాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే విధి విధానాలను ప్రకటించింది. అందుకు తగిన విధంగా రాష్ట్రంలో దరఖాస్తుల వెల్లువ కొనసాగుతున్నది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పదేండ్ల కాలంలో రూ. 64 కోట్లు కేటాయిస్తే..రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం 2024-25, 2025-26 సంవత్సరాలకు రూ.100కోట్లు కేటాయించి ఖర్చు చేస్తున్నది.

వికలాంగులను దివ్యాంగులుగా నామకరణం చేసిన మోడీ.. వారి సంక్షేమం కోసం చేస్తున్నదేమిటి?

మోడీ ప్రభుత్వం వికలాంగులకు బదులు దివ్యాంగులుగా పేరు మార్చి గొప్పలు చెప్పుకోవటం తప్ప వారి సంక్షేమం కోసం ఏ విధంగానూ కృషి చేయటంలేదు. కేంద్రం నుంచి వికలాంగులకు రావాల్సిన నిధులు కూడా సకాలంలో ఇవ్వడం లేదు. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల్లో వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ భర్తీ చేయడం లేదు. జాతీయ వికలాంగుల కమిషన్ ఊసే లేదు. వికలాంగుల సంక్షేమం విషయంలో కేంద్రం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పూర్తి శ్రద్ధ తీసుకుంటు న్నది. వికలాంగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు సీఎం రేవంత్‌రెడ్డి చిత్తశుద్దితో ఉన్నారు. ప్రపంచ జనాభాలో 100 కోట్లకు పైగా వికలాంగులుంటారని ఐక్యరాజ్య సమితి అంచనా. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో సుమారు 2.68 కోట్ల మంది ఏదో ఒక వైకల్యంతో బాధపడుతున్నారు. వీరిలో 1.5 కోట్ల మంది పురుషులు 1.18 కోట్ల మంది మహిళలున్నారు. రాజ్యాంగంలోని 41వ ఆర్టికల్‌లో అంగవైకల్యం, ఇతర అవాంఛనీయ సమస్యలు ఎదుర్కొంటున్న వారి సంక్షేమ కోసం నిర్దిష్ట ప్రణాళికలను రూపొందించాలని ఆదేశిక సూత్రాల్లో ఉన్నది. దేశంలో వికలాంగుల సంక్షేమం కోసం మొదటిసారిగా 1995లో చట్టం చేశారు.

ఈ చట్టం గుర్తించిన వైకల్యాలు ఏడు మాత్రమే. కానీ వికలాంగుల హక్కుల గుర్తింపు దిశగా ఇది ఓ మైలు రాయిగా చెప్పొచ్చు. కొన్ని సవరణలు చేస్తూ 2016లో కేంద్ర ప్రభుత్వం కొత్త వికలాంగుల చట్టాన్ని అమల్లోకి తెచ్చింది. దీనిలో 21 రకాల వైకల్యాలు చట్టపరమైన గుర్తింపును పొందాయి. కానీ కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని చిత్తశుద్ధితో అమలు చేయడం లేదు. ఆ చట్టాలు కాగితాలకే పరిమితమయ్యాయి.

## ఆర్‌బీఐ నుంచి అనుమతి ఎందుకు తీసుకోలేదు




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫార్ములా ఈ కార్ రేస్ నిర్వహణ కోసం ప్రభుత్వ నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్టు ఆరోపణలు ఎదుర్కొం టున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను సోమవారం ఏసీబీ అధికారులు రెండోసారి విచారించారు. కార్ రేసింగ్ నిర్వహణకు సంబంధించి కోట్ల రూపాయల ప్రభుత్వ ధనాన్ని విదేశీ కంపెనీ ఎఫ్ఈవోకూ పంపించే సమయంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) అనుమతి ఎందుకు తీసుకోలేదని నిలదీశారు. ప్రయివేట్ కంపెనీతో ఫార్ములా ఈ కార్ రేసింగ్ వంటి కార్యక్రమాలు చేపట్టినప్పుడు ప్రభుత్వ అనుమతి తీసుకున్నారా అని ప్రశ్నించారు. రేస్ నిర్వహణలో ప్రయివేట్ కంపెనీతో సివిల్ వర్క్ మాత్రమే నిర్వహిస్తామని ఒప్పందం కుదుర్చుకుని ఎందుకు కార్ రేసింగ్‌లో పాల్గొన్నారని ప్రశ్నించారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు సుదీర్ఘంగా ఏసీబీ అధికారులు ప్రశ్నించారు. ఏసీబీ డైరెక్టర్ తరుణ్ జోషి, జాయింట్ డైరెక్టర్ రీతూ రాజ్ , డీఎస్పీ మాజీద్‌ఖాన్‌లు కేటీఆర్‌ను విచారించారు. మొదటి సారీ విచారణకు హాజరైన సందర్భంగా ఇచ్చిన సమాధానాలనే కేటీఆర్ తిరిగి ఇచ్చినట్టు సమాచారం. తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను అంతర్జాతీయంగా పెంచడానికి రేస్ నిర్వహించామనీ, ఇందులో తాను చేసిన తప్పేవిరీ లేదని కేటీఆర్ ఏసీబీ అధికారులకు సమాధానమిచ్చినట్టు తెలిసింది. హెచ్ఎండీఏ నుంచి నిధులను విదేశీ కంపెనీలకు చెల్లించాలని అక్కడి అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చారా అనే ప్రశ్నకు, అవసరమైన మేరకు ఆదేశాలిచ్చానని కేటీఆర్ జవాబిచ్చినట్టు తెలిసింది. ఆర్‌బీఐ నుంచి ఎందుకు అనుమతి తీసుకోలేదనే ప్రశ్నకు స్పందిస్తూ అది అధికారులు చూసుకునే ప్రక్రియని అన్నట్టు సమాచారం. ఫార్ములా కార్ రేసింగ్ మొదటి దశ నుంచి ఒక ప్రయివేట్ కంపెనీ ఎందుకు తప్పుకుందని అడగగా, అది వారి నిర్ణయమని చెప్పినట్టు తెలిసింది. రెండోదశ కార్ రేస్ నిర్ణయం వెనుక ఇక్కడి వ్యాపారులకు, ప్రభుత్వానికి వచ్చే లాభాలే కారణమని తెలిపినట్టు తెలిసింది. తాను ఈ కార్ రేస్ నిర్వహణపై తీసుకున్న నిర్ణయంలో ఎలాంటి తప్పు లేదని పదేపదే కేటీఆర్ అన్నట్టు సమాచారం. 2021 జనవరి నుంచి 2023 డిసెంబర్ వరకు వాడిన రెండు సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, పర్సనల్ కంప్యూటర్లను ఈ నెల 18లోగా తమకు అందజేయాలని అధికారులు కేటీఆర్‌ను ఆదేశించారు. కాగా విచారణ కోసం బంజారాహిల్స్‌లోని ఏసీబీ కార్యాలయానికి కేటీఆర్ వచ్చే సందర్భంగా పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు ఆ ప్రాంతానికి చేరుకుని మద్దతుగా నినాదాలు చేశాయి. వారిని అతి కష్టం మీద పోలీసులు అక్కడి నుంచి పంపించి వేశారు.

తిప్పితిప్పి అవే ప్రశ్నలు: కేటీఆర్

విచారణలో ఏసీబీ అధికారులు తిప్పితిప్పి అవే ప్రశ్నలు వేసినట్టు కేటీఆర్ తెలిపారు. విచారణ అనంతరం ఆయన తన అభిమానులనుద్దేశించి మాట్లాడారు. విచారణలో ఏసీబీ అధికారులు వేసిన ప్రశ్నలే వేస్తూ తన నుంచి సమాధానాలు రాబట్టే ప్రయత్నం చేశారని అన్నారు. ఇందులో ఏ మాత్రం కొత్తదనం లేదని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి కేవలం కక్ష సాధింపుతోనే తనను జైలుకు పంపించాలని కుట్రతో ఇలాంటి కేసులను బనాయించారని ఆరోపించారు. ఎన్ని కేసులు పెట్టినా, జైలుకు పంపించినా భయపడే ప్రసక్తి లేదని కేటీఆర్ అన్నారు. తమ వెంట తెలంగాణ ప్రజలున్నారని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ఫార్ములా ఈ కార్ రేసింగ్ అంటూ వరుస పెట్టి కేసులు పెట్టి తమను ఇబ్బందుల పాలు చేయడమే రేవత్ లక్ష్యమని ఆరోపించారు.

## ఆపరేషన్ కగార్‌ను ఆపాలి

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: ఆపరేషన్ కగార్‌ను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తక్షణమే ఆపాలనీ, కాల్పుల విరమణను ప్రకటించాలనీ, మావోయిస్టుల తో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ శాంతి చర్చల కమిటీ, వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద ఉన్న ధర్నాచౌక్‌లో మహాధర్నా జరగనుంది. మంగళవారం ఉదయం 11.30 గంటలకు ఈ ధర్నా ప్రారంభమవుతుంది. జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ జి హరగోపాల్, కందిమళ్ల ప్రతాప్‌రెడ్డి అధ్యక్షత వహిస్తారు. ఈ ధర్నాలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి హరీశ్‌రావు, టీజేఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ కోదండరామ్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యదర్శి కె నారాయణ, సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు కెజి రామచందర్, ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రాజా, ఆరెస్పీ రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు, సీపీఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి ప్రసాదన్న, ఎస్‌యూసీఐ(సీ) రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ మురహరి, ఫార్వర్డ్‌బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి సురేందర్‌రెడ్డి, వీసీకే నాయకులు జిలకర శ్రీనివాస్‌తోపాటు ఆప్ నాయకులు మాట్లాడతారు. వారిలో ప్రముఖ పత్రికా సంపాదకులు కె శ్రీనివాస్, కె రామచంద్రమూర్తి, సినీనటుడు ఆర్ నారాయణమూర్తి, ఆలిండియా నాయకులు ఎంఎఫ్ గోపీనాథ్, సీఎస్సీ అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్, అరుణోదయ నాయకులు విమలక్క, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య తదితరులు హాజరై ప్రసంగిస్తారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన జిజెసి పరకాల విద్యార్థులు..

పరకాల:అమృత్ తెలంగాణ: నేడు ప్రకటించిన ఇంటర్ సప్లమెంటరీ పరీక్షా ఫలితాల్లో పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, అత్యుత్తమ ఫలితాలను సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ కె సంపత్ కుమార్ అన్నారు.జనరల్ విభాగంలో ద్వితీయ సంవత్సరంలో 14 మంది విద్యార్థులకుగాను, 14 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, ప్రథమ సంవత్సరంలో 20 మంది విద్యార్థులకు గాను, 18 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా ఒకేషనల్ విభాగంలో విద్యార్థులు 98 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కే సంపత్ కుమార్ మాట్లాడుతూ%ా% తమ కళాశాలలో 2025 - 26 విద్యా సంవత్సరానికి గాను, ఇప్పటివరకు 116 మంది విద్యార్థులు అడ్మిషన్ తీసుకోవడం జరిగిందన్నారు.. అధ్యాపకులతో కలిసి,గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని విద్యార్థులను కోరడం జరుగుతుందన్నారు తమ కళాశాలలో జనరల్ విభాగంలో ఎంపీసీ, బైపిసి, సి ఈ సి, హెచ్ ఈ సి, కోర్సులు, ఒకేషనల్ విభాగంలో ఏం ఎల్ టి, ఎంపీ హెచ్ డబ్యు(ఎఫ్), ఎల్ ఎం డి టి, పి ఎస్ టి టి,ఏం ఈ కోర్సులు తెలుగు, ఇంగ్లీష్ మీడియాలలో అందుబాటులో ఉన్నాయని అన్నారు..

# అమృత్ తెలంగాణ కథనానికి స్పందన

## తక్షణమే స్పందించిన ఎంపీడీవో గంగసాగర్ రెడ్డి, మురికి కాలువల శుభ్రతను చేపట్టిన సిబ్బంది...




జెసిబి తో మురికి కాలువను శుభ్రపరుస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది

నిర్మల్ జిల్లా కుబీర్ జూన్ 16 అమృత్ తెలంగాణ కుబీర్ గ్రామంలో వర్ష కాల ఆరంభంలోనే వరద నీరు మురికి కాలువలు శుభ్రంగా లేకపోవడంతో, రోడ్డుపైన ప్రవహించడమే కాకుండా, ఇండ్లలోకి వస్తున్నాయని సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి కుబీర్ మండల ఎంపీడీవో గంగాసాగర్ రెడ్డి,కి ముందస్తు చర్యలో భాగంగా మురికి కాలువలను శుభ్రపరచాలని వినతి పత్రం అందించిన సందర్భంగా అమృత్ తెలంగాణ దినపత్రికలో వార్త ప్రచురించగా వార్త కథనానికి -సానుకూలంగా స్పందించిన ఎంపీడీవో గ్రామంలో మురికి కాలువలను గ్రామపంచాయతీ సిబ్బంది చేత శుభ్రం చేయిస్తున్నారు.ఆ తర్వాత తక్షణమే గ్రామంలో అవసరమైన చోట్ల విద్యుత్ దీపాలను అమరుస్తామని తెలియజేశారు.



పరిశీలిస్తున్న సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి

# నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

## బియుఎస్ఎఫ్ఐ నిర్మల్ జిల్లా కార్యదర్శి నామత్కర్ నవీన్..

### జిల్లా విద్యాధికారి కార్యాలయంలో ఉన్నటువంటి సూపర్డెంట్ రమణ వినతి పత్రం ఇవ్వడం జరిగింది

నిర్మల్ జిల్లా జూన్ 16 అమృత్ తెలంగాణయుఎస్ఎఫ్ఐ నిర్మల్ జిల్లా కార్యదర్శి నామత్కర్ నవీన్, మాట్లాడుతూ :నిర్మల్ పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి నారాయణ విద్యాసంస్థలు ప్రభుత్వం నుంచి అనుమతి లేకుండా నిర్వహిస్తున్నారని ఆరోపణలు వచ్చాయి ప్రభుత్వం నుంచి ఒక విధంగా అనుమతి ఉంటే మరొక విధంగా పాఠశాలకు తోక పేర్లు పెడుతూ అక్రమంగా అడ్మిషన్ చేస్తూ మాయ మాటలు చెబుతూ కొనసాగుతున్నారు ప్రభుత్వం నుంచి అనుమతి ఉంటే జీవో ఇవ్వగలరు అని అన్నారు అలాగే అధిక ధరలకు పుస్తకాలు అమ్ముతున్న అలాగే పాఠశాలలో యూనిఫాం పుస్తకాలు బ్యాగులు అమ్ముతున్నారు విద్యా చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు ఒకవేళ బయట పుస్తకాలు కొంటాము అంటే యజమాన్యాలు పిల్లలపై ఒత్తిడి చేస్తున్నారు ఇదంతా జరుగుతున్నా కూడా మండల విద్యాధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడడం కూడా లేదు విద్యాశాఖ అధికారులు సర్కులర్ జారీ చేసినా కూడా కార్పొరేట్ విద్యాసంస్థలు నారాయణపై పట్టించుకోవడం లేదు విచ్చలవిడిగా పుస్తకాల దంధాన్ని కొనసాగుతున్నారు వెంటనే ఈ పాఠశాల పైన కఠిన చర్యలు తీసుకోవాలి లేనిపక్షంలో పాఠశాల ఎదురుగా ధర్నా చేస్తామని హెచ్చరిస్తున్నాం... యునైటెడ్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (USFI) నిర్మల్ జిల్లా కార్యదర్శి నామత్కర్ నవీన్.....



నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని విద్యాధికారి కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

# ఉత్తమ డాక్టర్లను సన్మానించిన అన్న బహుసాటే క్రాంతి సేన బృందం




ఉత్తమ డాక్టర్ గా అవార్డు పొందిన డాక్టర్ కాశీనాథ్ ను ఘనంగా సన్మానిస్తున్న అన్నబహుసాటే క్రాంతి సేన నాయకులు



ఉత్తమ డాక్టర్ గా అవార్డు పొందిన డాక్టర్ అనిల్ జాదవ్ ను ఘనంగా సన్మానిస్తున్న అన్నబాహుసాటే క్రాంతి సేన నాయకులు

నిర్మల్ జిల్లా బైంసా జూన్ 16 అమృత్ తెలంగాణ హైదరాబాదులో ఉన్నటువంటి సుమన్ టీవీ వారు ఇటీవలే ప్రకటించిన ఉత్తమ డాక్టర్ అవార్డు అందుకున్న బైంసా ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ కాశీనాథ్, ను. అదేవిధంగా ముధోల్ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్. డాక్టర్ అనిల్ ను ఈరోజు ముధోల్ నియోజకవర్గం అన్న బహుసాటే క్రాంతి సేన కమిటీ వారు శాలువాతో సన్మానించడం జరిగింది. డాక్టర్లు అందిస్తున్నటువంటి సేవలను గుర్తిస్తూ రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా మరెన్నో అవార్డులు రావాలని అన్న బహుసాటే క్రాంతి సేన రాష్ట్ర అధ్యక్షులు ఉత్తం భలేరావు, తెలపడం జరిగింది. ముధోల్ నియోజకవర్గం లో ఉన్నటువంటి పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల ప్రజలందరికీ అందుబాటులో ఉండి వైద్య వృత్తి ద్వారా సేవలందిస్తున్నటువంటి డాక్టర్లకు అన్న బహుసాటే బృందం ప్రత్యేక శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా. రిటైర్డ్ ఏఎస్ఐ చిలిమ్కర్ గంగాధర్. ఉపాధ్యాయులు శంకర్ గోరేఖర్. అన్న బహుసాటే క్రాంతి సేన మహిళా అధ్యక్షురాలు. బాసునూరే దురుపత్ బాయ్. సినిమా డైరెక్టర్ కొత్తూరు శంకర్. 108 టెక్నీషియన్ పూజారి లక్ష్మణ్. అన్న బహుసాటే రాష్ట్ర ఉపాధ్యాక్షుడు. చంద్రబాన్ గణపతి. తానూర్ మండల యువ నాయకుడు సాయినాథ్ గాయక్వాడ్ ఝూరీ తదితరులు పాల్గొని సన్మానించడం జరిగింది

# గోదావరి నది ఘట్ల వద్ద నిరంతరం నిఘా ఉంచండి గజ ఈత గాళ్ళు ఎల్లప్పుడు ఉండాలి : ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్





బాసర గోదావరినది గాట్లను అధికారులతో కలిసి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

నిర్మల్ జిల్లా బాసర జూన్ 16 అమృత్ తెలంగాణ బాసర గోదావరి నదిలో నిన్న జరిగిన సంఘటన దురదృష్టకరమని, ఐదుగురు యువకులు చనిపోయిన ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. సోమవారం ఆయన బాసర గోదావరి నది వద్ద నిన్న జరిగిన స్థలాన్ని పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గట్ల వద్ద 24 గంటలు గజ ఈతగాళ్ళు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పడవ నిర్వాహకుల వద్ద లైఫ్ టైం జాకెట్ కిట్లు ఉంటేనే అనుమతి ఇవ్వాలన్నారు. జాకెట్ కిట్లు ఉంటే యువకులు ప్రాణాలతో బతికే వారన్నారు. ఇకనైనా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిరంతరం నిఘా ఉంచాలన్నారు.

# భీమ్ ఆర్మీ అసెంబ్లీ అధ్యక్షుడుగా భగత్ ప్రవీణ్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : అదిలాబాద్ జిల్లా కేంద్రంలో బీమ్ ఆర్మీ కార్యాలయం యందు అదిలాబాద్ జిల్లా బీమార్మి అధ్యక్షులు షేక్ షకీల్ భగత్ ప్రవీణ్ నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది ఈ సందర్భంగా భగత్ ప్రవీణ్ మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షనే ధ్యేయంగా ఆజాద్ చంద్రశేఖర్ స్థాపించినటువంటి భీమ్ ఆర్మీ సంస్థ యందు తనపైన నమ్మకం తో బోథ్ అసెంబ్లీ అధ్యక్షులు గా నియమించినందుకు షకీల్ ధన్యవాదములు తెలుపుతూ రాజ్యాంగ పరిరక్షణ కోసం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ రాజ్యాధికారం కోసం హక్కుల కోసం అంతరం పోరాడుతూ అంబేద్కర్ ఆశయాలే ద్యేయంగా ముందుకు సాగుతూ భీమ్ ఆర్మీ ని బలోపేతం చేస్తానని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో కిరణ్, భీమ్ ఆర్మీ వార్డ్ అధ్యక్షులు రాహుల్, బీమ్ ఆర్మీ మైనారిటీ యూత్ ప్రెసిడెంట్ జావిద్ ఖాన్, షారుక్, అర్బజ్, కేశవ్, తదితరులు పాల్గొన్నారు




# బాసర ఘాట్ ఘటనా స్థలాన్ని పరిశీలించి నిన్న జరిగిన బాసర గోదావరి దుర్ఘటన నేపథ్యంలో తగిన భద్రత చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ఆదేశించారు





. అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : ఆదివారం బాసర గోదావరి లో జరిగిన దుర్ఘటన ప్రదేశాన్ని జిల్లా ఎస్పీ పరిశీలించిన తరువాత దుర్ఘటన నేపథ్యంలో తగిన భద్రత చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తో చర్చించామని భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని పుష్కర స్నానాల వద్ద భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని వెల్లడించారు. ఇలాంటి సంఘటనలు మరో మారు జరగకుండా చూస్తామని తెలిపినారు. పుష్కర ఘాట్ల వద్ద ప్రత్యేక హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చూపించారు. విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీస్ సిబ్బందిని ఆదేశించిటం జరిగింది. గోదావరి నదిలో పడవలు నడిపే వారిని పిలిపించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఎస్పీ స్వయంగా చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎస్పీ తో పాటు అవినాష్ కుమార్ ఐపిఎస్, ముధోల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్, బాసర ఎస్ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సి ఆర్ ఓ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ ఎస్.కె ఇర్ఫాన్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్ల ప్రధానం



సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : సి ఆర్ వో అనేది ప్రజల కోసం పనిచేయడం ప్రజలకు అవేర్నెస్ కల్పించడం వంటి ప్రయత్నాలు జిల్లాలో చేస్తుందని షేక్ ఇర్ఫాన్ తెలిపారు సి ఆర్ ఓ సభ్యులకు సర్టిఫికెట్లు అందించడం జరిగిందని పేర్కొన్నారు సి ఆర్ ఓ సభ్యులు పాల్గొనడం జరిగింది



సి ఆర్ ఓ జిల్లా ఉపాధ్యక్షులు ఎం శ్రీకర్ కు సర్టిఫికెట్ అందిస్తున్న దృశ్యం

# ఆత్మకూ తప్పని కష్టాలు

సిరిసిల్ల: అమృత్ తెలంగాణ: ఆఖరి మజిలీలో మరణించిన శవానికి సైతం కష్టాలు తప్పడం లేదు. మరణించిన వ్యక్తి దహన సంస్కారాలకు వైకుంఠదామం లేకపోవడం అంత దౌర్భాగ్యం మరోటి లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిరిసిల్లలోని చిన్న బోనాలకు చెందిన బత్తుల శంకర్ అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయనను దహన సంస్కారాలు చేయడానికి స్మశాన వాటిక లేకపోవడంతో రెండు కిలోమీటర్ల దూరంలో గల అటవీ ప్రాంతంకు శంకర్ మృతానికి తీసుకువెళ్లి, దహన సంస్కారాలు చేశారు. ప్రభుత్వం మారినా మా తలరాతలు మారటం లేదని, పాలకులు పట్టించుకోవడంలేదని, ఇంతటి దౌర్భాగ్య పరిస్థితి ఎవరికీ రావద్దని ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా మరణించిన వ్యక్తిని దహనసంస్కారాలకు తీసుకువెళ్లడానికి ఉపయోగించే వాహనం కూడా లేదని, మున్సిపల్ అధికారులు పేర్కొనడం దురదృష్టకరమని ఆ ప్రాంత ప్రజలు పేర్కొన్నారు. 100% ఆస్తి పన్నులు వసూలు అవుతున్న విలీన గ్రామాలపై పురపాలక సంఘం నిర్లక్ష్యంగా వహిస్తుందని చెప్పడానికి ఇవి ఉదాహరణగా చెప్పుకోవచ్చు.



# సిరిసిల్లలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం




సిరిసిల్ల: అమృత్ తెలంగాణ: పట్టణంలోని సాహితి విద్యాసంస్థ పాఠశాలలో 1999- 2000 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు 25 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా లహరి గార్డెన్స్ లో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం సోమవారం జరుపుకున్నారు. పూర్వ విద్యార్థులకు బోధన చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు ఒకరినొకరు కలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి సంతోషంగా గడిపారు.

# రైతు నేస్తం, రైతు భరోసా కార్యక్రమాలను లాంఛనంగా ప్రారంభోత్సవం:

**తొమ్మిది రోజుల్లో రైతుల ఖాతాల్లో రైతు భరోసా జమ**
**ప్రభుత్వం రైతు సంక్షేమానికి , అభివృద్ధికి కట్టుబడి ఉంది:**
**సన్న వడ్లకు 500 బొనస్ ఇవ్వడం జరిగింది:**
**1031రైతువేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం**
**రైతులకు వ్యవసాయం లాభసాటిగా ఉండాలి:**
**సాంకేతిక నైపుణ్యం, సోలార్ పై రైతులకు అవగాహన కల్పించాలి:**
**రాష్టం లో రైతులు 6 లక్షల 40 వేల మంది:**
**రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.**






అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి : రైతు నేస్తం కార్యక్రమం లో భాగంగా 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి సోమవారం లాంఛనంగా ప్రారంభించిన ఈ కార్యక్రమానికి జిల్లాలోని తలమడుగు మండలం సుంకిడి రైతువేదిక నుండి పాల్గొనీ మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా .రైతులు వ్యవసాయ విస్తరణ అధికారులు నిపుణులతో సంభాషించడానికి వీలు కల్పించే విధంగా వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యం రైతునేస్తం ను సోమవారం తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ,వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావ్ ప్రారంభించారు.

ముఖ్యమంత్రి మాట్లాడుతూ

రైతులు ఎన్నో కష్టాలతో ఆరుకాలం శ్రమించి పంటలను పండించే రైతన్నలు అందరికీ ఆహారం అందించే విధంగా ఎన్నో కష్టాలను ఎదుర్కొని ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొని, వర్షాలు ఎక్కువ వచ్చిన కరువులు వచ్చిన నీరు ఉన్నా లేకపోయినా వీటన్నిటిని ఎదుర్కొని గుండె ధైర్యంతో రైతు పంటలను పండిస్తున్నారని, మన తెలంగాణ రాష్టం అత్యంత వేగంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశం తో రాష్ట ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ఈ కార్యక్రమాలు అన్ని కూడా రైతులు సంపన్నులు కావాలనే లక్ష్యం తో ముందుకెళుతున్నదని, రాష్టంలో 70 లక్షల మంది రైతులు ఉన్నారనీ, వారి ఆదాయం పెంచే విధంగా ఇంకా ఎక్కువ నిధులు సమకూర్చి పల్లె పట్టణాల ప్రాంతాల్లో పాడి పంటలుతో సంపాదన చేకూరేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని , ఆరు లక్షల 40 వెల మంది రైతులు రైతు నేస్తం, రైతు భరోసా కార్యక్రమాన్ని పండగ వాతావరణం లో ప్రత్యక్షంగా విక్షిస్తున్నారన్నారు

రాష్టంలో ప్రజా ప్రభుత్వం రైతులను రాజు చేయడానికి వ్యవసాయం పండుగ చేయాలన్న ఉక్కు సంకల్పంతో చేస్తున్న ప్రయత్నాన్ని ఆశీర్వదించడానికి వచ్చిన రైతంగ సోదరులందరికీ కూడా మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుంచి ముఖ్యమంత్రి , క్యాబినెట్ మంత్రి వర్గం మంత్రివర్యులు అందరూ కూడా హైదరాబాద్ నుంచి రైతు వేదికలలో రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు

జిల్లాలో కూడా ఇక్కడ రైతు వేదిక సుంకిడి నుంచి ఈ కార్యక్రమానికి హాజరు కావడం జరిగిందనీ, ఇది చాలా మంచి కార్యక్రమం ఇప్పటివరకు ప్రతి మండలంలో రైతు వేదికలు ప్రారంభించడం జరిగింది రైతు వేదిక ద్వారా ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ నుండి సైంటిస్టులు రైతులు రైతువేదికలలో సేంద్రియ పద్ధతులు పంటను సాగు చేయడం ఎరువులు , పంట మార్పిడి , తదితర వాటి పై సలహాలు, సూచనలు రైతులకు అందిస్తున్నారని అన్నారు.

ముఖ్యంగా ఈ రోజు నుండి ఏడు రోజులలో రైతుల ఖాతాలో రైతు భరోసా కూడా ఎకరానికి 12,000 జమ అవుతాయని, ఇప్పుడు రైతులందరూ పొలంలో ఉన్నారు కాబట్టి వారికి పెట్టుబడి సహాయం సకాలంలో అందుతుందని, దీని వలన రైతులు సకాలంలో సాగు చేసి మంచి దిగుబడికి పెంచుకోవడానికి సహాయపడుతుందన్నారు.

ఈ సందర్భంగా రైతువేధికల్లో వీడియో కాన్ఫరెన్స్ సంభాషణ ద్వారా, రైతులు తమ ఉత్పాదకతను మెరుగు పరచుకోవడానికి వ్యవసాయ రంగంలో ఉత్తమ పద్ధతులను నేర్చుకోవడానికి దోహద పడుతుందని జిల్లా కలెక్టర్ అన్నారు.

జిల్లాల నుండి రైతులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని వ్యవసాయ పద్ధతుల్లో తమ అనుభవాలను, లాభాలను పంచుకున్నారు.

ఈ కార్యమం లో మాజీ జడ్పీటీసీ గణేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ కల్యాణలక్ష్మి రాజేశ్వర్, సీఈఓ పి ఎ సి ఎస్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మహేందర్ యాదవ్, వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, ప్రత్యేక అధికారి గజనన్, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, ,తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనదిచేయనైనద

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్






అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి రైతుల సంక్షేమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వారి సమస్యల పరిష్కారానికి రైతునేస్తం కేంద్రాలు కీలకంగా పనిచేయనున్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతునేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నేపథ్యంలో నిర్మల్ గ్రామీణ మండలంలోని చిట్యాల రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు. పంటల సాగు, పెట్టుబడులపై వచ్చే భారం తగ్గించేందుకు రైతు భరోసా పథకాన్ని నేటి నుంచే అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లకు అనుమతులు మంజూరు చేశామని, గృహ నిర్మాణానికి సిద్ధంగా ఉన్న లబ్ధిదారులకు తక్షణమే అనుమతులు ఇవ్వనున్నట్టు తెలిపారు. గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికి భూభారతి రెవెన్యూ సదస్సులు జరుగుతున్నాయని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివాదాస్పద భూములపై స్పష్టత ఇవ్వడంలో ఈ సదస్సులు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. రాష్ట ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు జిల్లా స్థాయిలో సమర్థవంతంగా అమలవుతున్నాయని, ప్రతి పథకం అర్హులైన లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి అంజి ప్రసాద్, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# యోగ దినోత్సవ పోస్టర్ల ఆవిష్కరణ.ప్రజలంతా యోగ కార్యక్రమంలో భాగస్వాములవ్వాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పిలుపు

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి- కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవం పోస్టర్లను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 21న నిర్మల్ పట్టణంలోని దివ్య గార్డెన్‌లో నిర్వహించే యోగ దినోత్సవ కార్యక్రమంలో ప్రజలందరూ పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. యోగ సాధన శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని, ప్రతి ఒక్కరూ రోజువారీ జీవనశైలిలో యోగాన్ని భాగంగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, జిల్లా అధికారులు, ఆయుష్, వైద్య ఆరోగ్య విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



యోగ పత్రాలను విడుదల చేస్తున్న జిల్లా పాలనాధికారి అభిలాష అభినవ్

# పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా నూరూ శాతం మొక్కలు నాటాలి - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : జిల్లాలో పచ్చదనం పెంపొందించేందుకు వన మహోత్సవంలో భాగంగా ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన వన మహోత్సవం జిల్లా స్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వన మహోత్సవంలో భాగంగా జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో విరివిగా పచ్చదనం పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది జిల్లాలో మొత్తం 69,55,268 మొక్కల నాటేందుకు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ఇప్పటికే అన్ని శాఖలకు టార్గెట్‌లు కేటాయించామని, ప్రతి శాఖ లక్ష్యం మేరకు మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ హాస్పిటల్లు, పాఠశాలలు, కార్యాలయాలు, రహదారుల ఇరువైపులా, ఇరిగేషన్ కాలువల వెంబడి ఖాళీ ప్రదేశాలను గుర్తించి విస్తృతంగా మొక్కలు నాటాలని సూచించారు. మొక్కలు నాటేందుకు ముందస్తు చర్యలు తీసుకొని, సమీప నర్సరీల నుంచి అవసరమైన మొక్కలు సమకూర్చుకోవాలి అన్నారు. నాటిన ప్రతి మొక్కకు కంచె లేదా ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ప్రతి వారం బుధవారం, శుక్రవారం రోజుల్లో మన ఊరూ – మన పచ్చదనం ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో భాగంగా 8089 ఇళ్లకు ఆమోదం లభించిందని తెలిపారు. త్వరితగతిన మార్కౌట్ పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పాఠశాలలు ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులకు వందశాతం యూనిఫాంలు పంపిణీ చేయాలని, ప్రతి విద్యార్థి యూనిఫాంలోనే స్కూల్‌కి హాజరు కావాలన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని, డ్రై డే యాక్టివిటీలు నిరంతరం చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, జిల్లా అటవీ సంరక్షణ అధికారి నాగిని బాను, ఆర్డీఓ రత్న కళ్యాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఖానాపూర్ ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు..



జన్నారం :అమృత్ తెలంగాణ: ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ పుట్టినరోజు వేడుకలను జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఆర్ఆర్ బంకట్ హాల్లో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముజాఫర్ ఏఎంసీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా ఖానాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఉనికే లేకుండా ఉన్న సమయాల్లో ఆ పార్టీ నుంచి 30 సంవత్సరాల చరిత్రను తిరగరాసి ఖానాపూర్ ఎమ్మెల్యేగా బొజ్జు పటేల్ గెలిచారన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం తను ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అనంతరం మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లను బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

కార్యక్రమంలో మండల లోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు ఇతర ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలి

ధర్మారం :అమృత్ తెలంగాణ: విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలని ధర్మారం ఎస్సై శీలం లక్ష్మణ్ అన్నారు. మండలం లోని నర్సింహుల పల్లి గ్రామంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న మల్లె వెంకట సుప్రజ రాసిన "అనుబంధాలు" కవితా పుస్తకాన్ని ధర్మారం ఎస్.ఐ. శీలం లక్ష్మణ్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నప్పటినుండే విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకొని పట్టుదలతో చదివితే ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవచ్చని అన్నారు. ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌళిక వసతులు ఉన్నాయని, ఉత్తమ బోధన చేసే అనుభవం గల ఉపాధ్యాయులు ఉన్నారని కావున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపాలనున్నారు. తెలుగు ఉపాధ్యాయుడు కందుకూరి భాస్కర్ ప్రోత్సాహంతో సుప్రజ రాసిన పుస్తకం చాలా బాగుందని, విద్యార్థి సుప్రజ ఇంత చిన్న వయసులోనే అద్భుతమైన కవిత్వం రాసిందని, తనను స్ఫూర్తిగా తీసుకుని మిగతా విద్యార్థులు కూడా చదువుతోపాటు తమకు ఇష్టమైన ఇతర రంగాలలో కూడా రాణించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు యూనిఫామ్ లు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు ఎస్. ఐ. లక్ష్మణ్ అందజేశారు ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగుల రవీందర్ అధ్యక్షత వహించారు పుస్తకాన్ని కవి, రచయిత అడిచర్ల సతీష్ కుమార్ పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేందర్, రమేష్, ఆంజనేయులు, పుష్పలత, శ్రీనివాస చక్రవర్తి, భాస్కర్, రాం చంద్రారెడ్డి విద్యా కమిటీ సభ్యులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఉట్నూరు మండలం బిర్సాయిపేట వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో క్షతగాత్రులను ఆదిలాబాద్ రిమ్స్ లో ఎమ్మెల్యే పాయల్ శంకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ ను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు

# రాజన్నను దర్శించుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్

వేములవాడ :అమృత్ తెలంగాణ: కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని సోషల్ జస్టిస్ సాధ్యమని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. సోమవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలసి రాజన్నను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్, ఆది శ్రీనివాస్ లకు ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికినారు. స్వామి వారికి కోడెమొక్కు చెల్లించుకొన్న అనంతరం స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. కల్యాణ మండపంలో మంత్రి , విప్ లకు ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వదించిన అనంతరం ఆలయ ఈఓ రాధ బాయ్ శేష్ వస్త్రం అందించి లడ్డుప్రసాదంతో పాటుగా స్వామి వారి చిత్రపటానికి అందజేశారు. అనంతరం చైర్మన్ గెస్ట్ హౌస్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మా ఇంటి ఇలవేల్పు, కులదైవం వేములవాడ రాజన్న అని, ఏ పని మొదలుపెట్టిన స్వామి వారిని దర్శించుకుని ముందుకు వెళ్తామని తెలిపారు. 1984లో ఎన్ ఎస్ యు ఐ నుండి మొదలుకొని నేటి వరకు కాంగ్రెస్ పార్టీలోనే ప్రయాణం కొనసాగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడు యాత్ర దేశ రాజకీయాలను మార్చిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు సోషల్ జస్టిస్ జరుగుతుందని ఆయన వెల్లడించారు. సోనియా గాంధీ, అగ్రనేత రాహుల్ గాంధీ, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ మార్గ నిర్దేశాలతో, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి సంక్షేమను దూసుకు వెళ్తున్నట్లు ఆయన వెల్లడించారు. మిగులు రాష్ట్రంగా ఇచ్చిన రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత గత బిఆర్ఎస్ ప్రభుత్వానిది, అయితే ప్రతి నెల వడ్డీలు కడుతూ ప్రజల సంక్షేమ పథకాలను ఆపకుండా అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి దక్కుతుందని కొనియాడారు. రాష్ట్రంలో అధికారం చేపట్టి 18 నెలల్లోనే రైతులకు రుణమాఫీ, సన్న బియ్యం, రికార్డు స్థాయిలో రేషన్ కార్డుల పంపిణీకి, మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం, 59 వేల ఉద్యోగులు ఇచ్చిన ఘనత



కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేనిని అన్నారు. 18 నెలలనే ఈ స్థాయిలో ప్రజా సంక్షేమానికి కృషి చేసిన రాష్ట్రం దేశంలో ఏదైనా ఉందా అని ప్రశ్నించారు బిజెపి పాలిత రాష్ట్రాలలో ఎక్కడైనా ఇలాంటి పథకాలు అమలు చేస్తున్నారని చెప్పాలని సవాల్ విసిరారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీలకు రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసినందుకు ఆగస్టు 1న అసెంబ్లీ చట్టం చేశారని రాబోయే రోజుల్లో దేశంలో ఇదే అమలవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వేములవాడ రాజన్న, ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దీవెనలతో, ప్రజల ఆశీస్సులతో, కాంగ్రెస్ పార్టీ అగ్రనేతర్ ఆశీస్సులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితో అప్పగించిన ఎస్సీ ఎస్టీ మైనార్టీ శాఖ పనులను సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు శాఖలో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరిస్తూ గత ప్రభుత్వం ప్రజలకు అందించలేని సేవలను అందిస్తూ ప్రజాపాలనలో ముందుకు తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తోపాటు తదితరులున్నారు

# గంజాయి కేసులో మరో ముగ్గురు అరెస్ట్..




అశ్వారావుపేట :అమృత్ తెలంగాణ: గత నెల మే 8 వ తేదీన అశ్వారావుపేట లో నమోదు అయిన గంజాయి కేసులో సోమవారం మరో ముగ్గురిని సీఐ నాగరాజు రెడ్డి అరెస్ట్ చేసారు. నమోదు అయిన రోజు ఏడుగురిని, ఇటీవల ఏడుగురిని అరెస్ట్ చేసారు. సోమవారం పట్టుబడ్డ ఈ ముగ్గురు ని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు. కాగా అరెస్టు అయిన వారు ములగచర్ల వంశీ, పాండ్ల గౌరీ ప్రసాద్, కోడెల్లి మదన్,

ఇటీవల అరెస్ట్ అయిన ఏడుగురు వీరంతా అశ్వారావుపేట కు చెందిన స్థానిక యువకులు గంజాయి సేవించే వారు కావడం విచారకరం. ఈ కార్యక్రమంలో ఎస్.హెచ్.ఓ ఎస్ఐ యయాతి రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుంచి రైతు భరోసా నిధుల జమ అవుతాయి..!



ఆళ్ళపల్లి :అమృత్ తెలంగాణ: అన్నదాతలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పిందని, నేటి నుంచి మండలంలోని రైతులకు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ అవుతాయని స్థానిక ఎంపీడీవో, ఏఓ డి.శ్రీనివాస్, అనిల్ కుమార్ చెప్పారు. ఈ మేరకు సోమవారం వారు మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు నేస్తం పై రాష్ట్ర సీఎం ఎ.రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని హాజరైన రైతులకు చూపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్షాకాల పంటలకు పెట్టుబడి కోసం మంగళవారం నుంచి రైతుల ఖాతాల్లో భరోసా నిధులు జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఎకరాలతో సంబంధం లేకుండా అందరికీ డబ్బులు వేయనున్నట్లు తెలిపారు. కాగా, ఈ పథకం కింద ఎకరానికి రూ.6 వేల చొప్పున ఏటా రెండు సార్లు ప్రభుత్వం పెట్టుబడి సాయం అందిస్తోందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్యదర్శి వి.శిరీష, ఏఈఓ విజయ్ వంశీ, వివిధ పార్టీల నాయకులు, మహిళలు, రైతులు టి.ముత్తిలింగం, ఎం.శేఖర్, పెండెకట్ల పాపారావు, జి.రామయ్య, వూకె ఎర్రయ్య, సయ్యద్ యూనుస్, సుభద్ర, తదితరులు పాల్గొన్నారు.

# నకిలి విత్తనాల ముఠా పట్టివేత..

బెజ్జంకి/ సిద్దిపేట రూరల్ అమృత్ తెలంగాణ: నకిలీ విత్తనాలపై జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు తమదైన శైలిలో చాకచక్యంగా వ్యవహరించి ఉక్కుపాదం మోపారు. ఆదివారం సిద్దిపేట జిల్లాలోని బెజ్జంకి మండల కేంద్రంలో రైతు ఎండ్ల బండి చౌరస్తా వద్ద టాస్క్ ఫోర్స్,వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులు దాడి చేసి నకిలీ విత్తనాల ముఠాను అదుపులోకి తీసుకుని స్థానిక పోలీస్ స్టేషనుకు తరలించి ప్రాథమిక విచారణ చేపట్టారు. సోమవారం సిద్దిపేట రూరల్ సీఐ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో టాస్క్ ఫోర్స్ ఏసీపీ రవీందర్ నిందితుల వివరాలు వెల్లడించారు. మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం సర్వాయిపేట గ్రామానికి చెందిన దుర్గం శేఖర్(30),ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడప జిల్లా మైదకూర్ కు చెందిన ఇనుకొల్లు వసంత రాంరెడ్డి(50),నంద్యాల,కొండపల్లి గ్రామానికి చెందిన కుందవరం ప్రభాకర్(50) నకిలీ విత్తనాల ముఠాపై టాస్క్ ఫోర్స్ సీఐ జానకి రాంరెడ్డి,రూరల్ సీఐ శ్రీను,బెజ్జంకి ఎస్ఐ బద్దిపడగ తిరుపతి రెడ్డి,ఏఓ సంతోష్ దాడి చేసి సుమారు 4 కిలోల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం




చేసుకున్నారు.స్థానిక పోలీస్ స్టషన్ యందు చేపట్టిన ప్రాథమిక విచారణలో మరిన్ని పత్తి విత్తనాలను గ్రామ శివారులోని పట్టుపురుగుల కేంద్రం వద్ద నిల్వ చేశామని నిందితులు వెల్లడించడగా సుమారు 160 కిలోల నకిలీ పత్తి విత్తనాలను పట్టుకుని అధికారులు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు.ముగ్గురు నిందితులపై బెజ్జంకి ఎస్ఐ కేసు నమోదు చేయగా రిమాండుకు తరలించామని వెల్లడించారు.టాస్క్ ఫోర్స్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అలాంటి వారికే అవకాశాలు ఎక్కువంటున్న నిధి అగర్వాల్..!




స్లో అండ్ స్టడీ విన్స్ ద రేస్ అనే ఫార్ములాతో వస్తున్న అవకాశాలను చేసుకుంటూ వెళ్తుంది ఉత్తరాధి భామ నిధి అగర్వాల్. అక్కినేని బ్రదర్స్ నాగ చైతన్య అఖిల్ ఇద్దరితో సినిమాలు చేసిన నిధి అగర్వాల్ ఆ సినిమాలు నిరాశపరచడంతో కెరియర్ రిస్క్ లో పడ్డది. ఆ టైం లోనే పూరీ జగన్నాథ్ ఇస్మార్ట్ శంకర్ అమ్మడికి మంచి బ్రేక్ ఇచ్చింది. ఆ సినిమాలో మరో హీరోయిన్ నభా నటేష్ ఉన్నా కూడా నిధి గ్లామర్ షోకి ఎక్కువ మార్కులే పడ్డాయి. ఆ సినిమాతో కెరియర్ జోష్ వచ్చినా ఆ తర్వాత మళ్లీ యదావిధిగానే ఆఫర్లు లేకుండాపోయాయి. ఇక ఖాళీగా ఎందుకని గల్లా అశోక్ తొలిపరిచయంగా చేసిన హీరో సినిమాలో నటించింది నిధి అగర్వాల్. ఈ గ్యాప్ లో కోలీవుడ్ షిఫ్ట్ అయిన అమ్మడు అక్కడ జయం రవి శింబు లాంటి స్టార్ హీరోలతో నటించి క్రేజ్ తెచ్చుకుంది. తెలుగులో కన్నా తమిళంలో ఎక్కువ పాపులర్ అయ్యింది నిధి అగర్వాల్. రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో తన సినీ జర్నీపై స్పందిస్తూ.. సినిమాల్లో 20 శాతం నటనకు 80 శాతం అందానికి ప్రాముఖ్యత ఉంటుందని చెప్పింది. కేవలం టాలెంట్ ఉంటేనే ఛాన్సులు వస్తాయంటే తాను ఒప్పుకోను..

# సెకండ్ ఇన్నింగ్స్ కి రెడీ అంటున్న ముద్దుగుమ్మ..!

బెంగళూరు భామ ప్రణీత నటించిన తక్కువ సినిమాలతోనే తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంది. స్టార్ హీరోయిన్ క్రేజ్ తెచ్చుకోకపోయినా సరే ప్రణీత అంటే ఇష్టపడే ప్రేక్షకులు కూడా ఉన్నారని చెప్పొచ్చు. కన్నడంలో పోకిరి రీమేక్ సినిమాతో తెరంగేట్రం చేసిన ప్రణీత తెలుగులో కూడా సినిమాలు చేసింది. యువ హీరోలు తనీష్ రామ్ సినిమాల్లో నటించిన ప్రణీత సుభాష్ పవన్ కళ్యాణ్ అత్తారింటికి దారేది సినిమాలో కూడా నటించి మెప్పించింది. ఓ పక్క సినిమాలు చేస్తూనే సడెన్ గా అమ్మడు పెళ్లి చేసుకుని షాక్ ఇచ్చింది. బిజినెస్ మెన్ నితిన్ రాజ్ తో ప్రణీత పెళ్లి అందరిని సర్ ప్రైజ్ చేసింది. ప్రణీతకి అప్పుడే పెళ్లి చేసుకోవాలనే ఆలోచన లేకపోయినా నితిన్ రాజ్ పెళ్లి ప్రపోజల్ తెచ్చే సరికి ఆమె కాదనలేకపోయిందట. ఈ జూన్ లో ఒక బేబీకి కూడా జన్మనిచ్చింది ప్రణీత. ఆఫ్టర్ మ్యారేజ్ సినిమాలకు దూరంగా ఉంటూ వచ్చిన ప్రణీత కరోనా లాక్ డౌన్ టైం లో తన సోషల్ యాక్టివిటీస్ తో ప్రేక్షకులను అలరించింది. తనవంతు సాయంగా కొవిడ్ లాక్ డౌన్ టైం లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసింది ప్రణీత. ఇక ఇప్పుడు ప్రణీత మళ్లీ సినిమాలు చేసేందుకు రెడీ అంటుంది. సెకండ్ ఇన్నింగ్స్ గురించి మాట్లాడుతూ




ఒక మదర్ గా నా కర్తవ్యాన్ని పూర్తి చేశాను.. ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసేందుకు సిద్ధంగా ఉన్నాను అంటూ చెప్పింది. పాపని పుట్టగానే నీ కర్తవ్యం పూర్తయిందా అంటూ ప్రణీత మీద నెటిజెన్లు కామెంట్ చేస్తున్నారు. అయితే భర్త ఎంత బిజినెస్ మెన్ అయినా కూడా తనకంటూ ఒక జాబ్ రోల్ ఉండాలని మళ్లీ తనకు ఇంత క్రేజ్ తెచ్చిన సినిమాల పైనే ఫోకస్ చేయాలని చూస్తుంది ప్రణీత. అందుకే తన ప్రతి అప్డేట్ సోషల్ మీడియాలో షేర్ చేస్తూ అలరిస్తుంది. ఈమధ్యనే మళ్లీ తన హాట్ ఫోటో షూట్స్ తో ఫాలోవర్స్ ని ఎట్రాక్ట్ చేస్తుంది ప్రణీత.

# ఎన్టీఆరా.. మజాకా.. జపాన్ భాషలో రప్ఫాడించాడు..!

మెగా పవర్ స్టార్ రాంచరణ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ కాంబినేషన్లో తెరకెక్కిన మూవీ 'ఆర్ఆర్ఆర్ (రౌద్రం రణం రుధిరం). మెగా నందమూరి అభిమానులతోపాటు యావత్ ఇండియన్ ప్రేక్షకులను 'ఆర్ఆర్ఆర్' మూవీ ఓ రేంజులో ఆకట్టుకుంది. విడుదలకు ముందు నుంచి ఈ సినిమాపై భారీ అంచనాలను పెంచిన రాజమౌళి అందుకు తగ్గట్టుగానే 'ఆర్ఆర్ఆర్'ను తెరకెక్కించింది. 'అల్లూరి'గా రాంచరణ్ కొమురంభీంగా రాంచరణ్ సీతగా అలియాభట్ బ్రిటిష్ ప్రిన్సెస్ గా ఓలివియాలు నటించారు. బాలీవుడ్ నటుడు అజయ్ దేవగణ్ వెటరన్ బ్యూటీ శ్రియ శరణ్ సముద్రఖని తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాకు ఇండియన్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను నెలకొల్పి నిర్మాతలకు కాసులవర్షం కురిపించింది. తాజాగా ఈ మూవీని జపాన్ భాషలోనూ విడుదల చేస్తున్నారు. ఈక్రమంలోనే 'ఆర్ఆర్ఆర్' బృందం జపాన్ రాజధాని టోక్యోలో పర్యటిస్తోంది. ఉదయం నుంచే రాంచరణ్ ఉపాసన ఎన్టీఆర్ ప్రణతి రాజమౌళి రమ తదితరులు 'ఆర్ఆర్ఆర్' ప్రమోషన్స్ ను ఓ రేంజులో చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు వీడియోలు నెట్టింట్లో వైరల్ గా మారాయి. కొద్దిసేపటి క్రితమే 'ఆర్ఆర్ఆర్' బృందం టోక్యో వీధుల్లో 'దోస్తీ' పాటకు సందడి చేస్తూ రోడ్డును దాటారు. ఈ వీడియోను ఎన్టీఆర్ రాంచరణ్ పోస్టు చేయగా వైరల్ అయింది. అయితే తాజాగా ఎన్టీఆర్ అభిమానులు మరో వీడియోను నెట్టింట్లో వైరల్ చేస్తున్నారు. ఈ మూవీ ప్రమోషన్స్ లో భాగంగా టోక్యోలో 'ఆర్ఆర్ఆర్' టీం మీడియా ప్రెస్ మీట్ నిర్వహించింది. అయితే ఎన్టీఆర్ ఎవరూ ఊహించని విధంగా జపాన్ భాషలో మాట్లాడి అక్కడి వారిని ఆకట్టుకున్నాడు. జపాన్ భాషలో అభిమానులను పలుకరించడంతోపాటు వారిని ఉత్తేజపరిచాడు. సుమారు 70 సెకన్ల నిడివితో ఉన్న ఈ వీడియో ఎన్టీఆర్ అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటోంది.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# బ్యూటీ విత్ టాలెంట్.. లైగర్ భామ షైనింగ్..



బాలీవుడ్ అందాల భామ అనన్యా పాండే ఇటీవలే రౌడీ బోయ్ విజయ్ దేవరకొండతో లైగర్ సినిమాలో నటించింది. పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఆ సినిమా పాన్ ఇండియా రిలీజైంది. సినిమా అంచనాలకు తగినట్టుగా లేకపోవడంతో బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. ఆ సినిమాపై ఎన్నో ఆశలు పెట్టుకున్న అనన్యా పాండే కూడా సినిమా రిజల్ట్ తో డీలా పడ్డది. లైగర్ తో సౌత్ లో సత్తా చాటాలని అనుకున్న అమ్మడికి సినిమా ఫెయిల్యూర్ షాక్ ఇచ్చింది. అంతేకాదు లైగర్ హిట్ కొడితే తెలుగులో వరుస సినిమాలు చేయాలని అనుకున్న ఆలోచనలకు బ్రేక్ పడేలా చేసింది. స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2 సినిమాతో సిల్వర్ స్క్రీన్ కి ఎంట్రీ ఇచ్చిన అనన్యా పాండే చేసిన మూడు నాలుగు సినిమాలకే బ్యూటీ విత్ టాలెంట్ అనిపించుకుంది. లైగర్ సూపర్ హిట్ అయితే ఎలా ఉండేదో కానీ ఆ సినిమా ఫ్లాప్ అవడం అమ్మడికి తెలుగులో మరో ఛాన్స్ రాకుండా చేసింది. ప్రస్తుతం బాలీవుడ్ లో కో గయే హమ్ కహన్ డ్రీం గర్ల్ 2 సినిమాల్లో నటిస్తుంది అనన్యా పాండే. సినిమాలే కాదు వెబ్ సీరీస్ లకు అమ్మడు ఓకే అనేస్తుంది. గెహ్రాయాన్ వెబ్ సీరీస్ లో దీపికా పదుకొనేకి పోటీగా అనన్యా పాండే నటనతోనూ అందంతోనూ మెప్పించింది. సోషల్ మీడియా ఫోటో షూట్స్ తో కూడా ఫ్యాన్స్ ని ఆకట్టుకుంటుంది

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com